---

పల్లవి: ఊహల పల్లకివా... ఓ చెలియా.... వేసవి మల్లికవా.... ఓ సఖియా...

పున్నమి వెన్నెలవా... నా చెలియా చీకటిలోన దారిని చూపే కొంటె తారకవు నీవా...

నువ్వేనా చెలియా నువ్వేనా ఇది నిజమా కలవరమా మది పలికే హాయి రాగమా

అతిశయమా పరవశమా ఉలికిపడే లేత ప్రాయమా ఇది వరమా మధు వనమా జతపడవే కొత్త అందమా

||ఊహల|| ఊహాలో ఊసులో ఉన్నది నీవురా ఆశలో శ్వాసలో అంతటా నీవురా

చరణం:1 ఇన్నాళ్ళు నా కళ్ళు చూసింది నీకోసమే ఎన్నెల్లో ఎంగిళ్ళు కోరింది నా ప్రాయమే

సిగ్గు వేస్తుంది నాకు అంతగా రెచ్చిపోకు చచ్చినా ఊరుకోను నా గుండెలో స్వరాలు రేపింది నువ్వేనా చెలియా

నువ్వేనా ఇది నిజమా కలవరమా మది పలికే హాయి రాగమా

అతిశయమా పరవశమా ఉలికిపడే లేత ప్రాయమా ఇది వరమా మధు వనమా జతపడవే కొత్త అందమా

ఋ..ఋ...ఋ...ఋ....

చరణం:2 ఎన్నెన్నో ఆవిర్లు చూసావా నా శ్వాసలో.. వేధించే వేవిళ్ళు సూదంటి నీ చూపులో...

ఆకురాయంటి సోకు ఆశ పెట్టింది నాకు ఆగనంటోంది ఈడు నా మేనిలో తుఫాను రేపింది

ఊహల పల్లకినా నీ కలలో వేసవి మల్లికనా ఆశలలో పున్నమి వెన్నెలనా నీ మదిలో చీకటిలోన దారిని

చూపే కొంటె తారకను నేనా నేనేనా నిజామా.......

ఇది నిజమా కలవరమా మది పలికే హాయి రాగమా అతిశయమా పరవశమా ఉలికిపడే లేత ప్రాయమా

ఇది వరమా మధు వనమా జతపడవే కొత్త అందమా

www.teluguLyrics.org